


# నేటి నిజం


తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ | శుక్రవారం 9-4-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 207 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ఏటా రూ.2 వేల కోట్లతో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి



హైదరాబాద్, ఏప్రిల్ 8:తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కార్పొరేట్‌స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఏడాదికి 2 వేల కోట్ల రూపాయలతో అమలు చేయనున్న బృహత్తర విద్యా పథకం అమలుకు తుది మార్గదర్శకాలను రూపొందించాలని సంబంధిత అధికారులను సబ్ కమిటీ ఆదేశించింది. బృహత్తర విద్యా పథకం అమలుపై ఏర్పాటైన క్యాబినేట్ సబ్ కమిటీ సంబంధిత అధికారులతో గురువారం నగరంలోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో సమావేశమైంది. మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, ఇతర ఉన్నతాధికారులు భేటీలో పాల్గొన్నారు.వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతి కోసం తీసుకుంటున్న చర్యలను క్యాబినేట్ సబ్ కమిటీ అధికారులను అడిగి తెలుసుకుంది. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందించాలనే సీఎం కేసీఆర్ బలమైన సంకల్పానికి ప్రతిరూపంగా దేశంలో ఎక్కడాలేని విధంగా బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల బిడ్డల కోసం ఇప్పటికే ఇంగ్లీష్ మీడియంలో గురుకులాలను ఏర్పాటు చేసిన రాష్ట్రం తెలంగాణ అని కమిటీ పేర్కొంది. నాణ్యమైన విద్య అందిరికి అందినప్పుడే మానవ వనరులు అభివృద్ధి చెందుతాయన్న సీఎం భావనకు అనుగుణంగా రాష్ట్రంలో విద్యారంగంలో వినూత్నమైన మార్పులు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాయని కమిటీ పేర్కొంది.

ఉన్నత విద్య సమర్థంగా అమలు కావాలంటే ప్రాథమిక విద్యారంగాన్ని పటిష్ట పరచడం ద్వారానే సాధ్యమవుతుందని భావించి మన రాష్ట్రంలో పాఠశాల విద్యారంగాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దుతున్నామని మంత్రులు పేర్కొన్నారు. పాఠశాలకు అవసరమైన అదనపు గదులు, నూతన భవనాలు, తాగునీరు, డిజిటల్ తరగతులు వంటి మౌలిక సదుపాయాలను సంపూర్ణంగా ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చిత్రా రామచంద్రన్, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, పంచాయతీరాజ్‌శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, కార్యదర్శి రఘునందన్‌రావు, విద్యాశాఖ సంచాలకులు దేవసేన తదితరులు పాల్గొన్నారు.

## నిరాడంబరంగా ఉగాది వేడుకలు: మంత్రి అల్లోల

హైదరాబాద్, ఏప్రిల్ 8: ప్రతి ఏటా ఉగాది వేడుకలను ప్రభుత్వం నిర్వహించడం ఆనవాయితీ. అయితే కరోనా వైరస్ వ్యాప్తి నిరోధక చర్యల్లో భాగంగా సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఈసారి కూడా ఉగాది వేడుకలను నిరాడంబరంగా నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఇళ్లలోనే ఉండి టీవీలలో ప్రత్యక్ష ప్రసారం ద్వారా పంచాంగ శ్రవణాన్ని వీక్షించాలని సూచించారు. కరోనా వైరస్ వ్యాప్తి దృష్ట్యా భక్తులు ప్రస్తుత పరిస్థితిని అర్థం చేసుకొని, సహకరించాలని కోరారు.

బొగ్గులకుంటలోని దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో ఈ నెల 13న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి శ్రీలక్ష్మినర్సింహా స్వామి దేవాస్థాన ఉగాది పంచాంగాన్ని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆష్కరిస్తారు. అనంతరం ఉదయం 10.45 నిమిషాలకు బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి పంచాంగ పఠన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.

## రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలి

హైదరాబాద్ : అధికారులు, ప్రజాప్రతినిధులు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల అడిషనల్ కలెక్టర్లు, డీఆర్డీఓలు, డీపీఓలు, డీఎల్ పీఓలు, ఎంపీడీఓలు, ఎంపీఓలు, సర్పంచ్ లు, గ్రామ కార్యదర్శులు తదితర అధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాటాడుతూ..పల్లె ప్రగతి, పచ్చదనం -పరిశుభ్రత-పారిశుద్ధ్యం ఒక జీవన విధానం కావాలి. గ్రామాల్లో నిత్యం పారిశుద్ధ్యం కొనసాగాలని నర్సరీలను, నాటిన మొక్కలను సంరక్షించాలన్నారు. డంపింగ్ యార్డులు, పల్లె పకృతి వనాలు, వైకుంఠ ధామాలు అన్నీ ఉపయోగంలోకి తేవాలని ఆదేశించారు.

ప్రతి గ్రామం దేశానికి ఆదర్శంగా నిలవాలి. అవార్డులు రావాలి. కరోనా విజృంభన నేపథ్యంలో మరింత అప్రమత్తంగా సర్పంచ్‌లు, గ్రామ కార్యదర్శులు, ఇతర అధికారులు పని చేయాలని మంత్రి ఆదేశించారు. సీఎం కేసీఆర్ రూపొందించిన పల్లె ప్రగతి అత్యంత విజయవంతమైన కార్యక్రమం అన్నారు.

## ఆగస్టు నాటికి ప్రతి గ్రామానికి ఫైబర్ కనెక్టివిటీ : మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఏప్రిల్ 8: ఆగస్టు నాటికి ప్రతీ గ్రామ పంచాయతీకి ఇంటర్‌నెట్ కనెక్టివిటీ అందించనున్నట్లు రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ తెలిపారు. తెలంగాణ ఫైబర్ గ్రిడ్ కార్పొరేషన్ బోర్డు సమావేశం గురువారం జరిగింది. ఈ భేటీలో మంత్రి కేటీఆర్‌తో పాటు ఐటీ, ఆర్థికశాఖ, మిషన్ భగీరథ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ..టి-ఫైబర్ పరిధిని పట్టణ ప్రాంతాలకూ విస్తరిస్తామన్నారు. అధికారులు జీహెచ్‌ఎంసీలో సర్వే చేసి నివేదిక ఇవ్వాలన్నారు. పట్టణాల్లోని ప్రతి ఇంటికి బ్రాడ్ బ్యాండ్ చేరుకోవాలన్నారు.జూన్ నుంచి 30 వేల ప్రభుత్వ కార్యాలయాలకు టి-ఫైబర్ కనెక్షన్ అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. రైతు వేదికలను టి-ఫైబర్‌తో అనుసంధానిస్తామన్నారు. ఈ క్రమంలో ప్రయోగాత్మకంగా ఇప్పటికే 5 రైతు వేదికలను టి-ఫైబర్‌తో అనుసంధానిం చినట్లు చెప్పారు. ప్రతి రైతుకూ ఇంటర్నెట్ ఫలాలు అందిం చాలన్నారు. మిషన్ భగీరథ పనులు పూర్తయిన గ్రామీణ ప్రాంతాల్లో టి-ఫైబర్ పనులు పెద్దఎత్తున కొనసాగుతున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## మత్స్యగిరి దేవస్థానం అభివృద్ధికి కృషి : మంత్రి మల్లారెడ్డి



యాదాద్రి భువనగిరి,ఏప్రిల్ 8:: జిల్లాలోని వలిగొండ మండలం వెంకటాపురం గ్రామ పరిధిలో గల శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామిని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. అర్చకులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామిని చ్చారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ నివారణకు ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఏడు సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, నాగార్జునసాగర్ ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## భారత్‌పై సైబర్ దాడులు చేసే సామర్థ్యం చైనాకుంది: సీడీఎస్ బిపిన్ రావత్

న్యూఢిల్లీ , ఏప్రిల్ 8: భారత్‌పై సైబర్ దాడులు చేపట్టే సామర్థ్యం చైనాకు ఉన్నదని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ట (సీడీఎస్) బిపిన్ రావత్ అన్నారు. ఇందుకు రక్షణశాఖకు కావాల్సిన విధానాన్ని తయారుచేసేందుకు ప్రయత్నిస్తున్నదని చెప్పారు. ఇటువంటి బెదిరింపులను ఎదుర్కోవటానికి భారతదేశం సైబర్ రక్షణపై దృష్టి సారిస్తున్నదని, ప్రమాదకర సైబర్ సామర్థ్యాలపై కూడా కృషి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

భారత్-చైనా దేశాల మధ్య శుక్రవారం 11 వ రౌండ్ కార్ప్స్ కమాండర్ స్థాయి చర్చలకు ముందు జనరల్ బిపిన్ రావత్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకున్నాయి.'మేం ప్రారంభంలో కొంచెం నెమ్మదిగా ఉన్నాం. అందువల్లనే సంవత్సరాలుగా సామర్థ్య భేదం వచ్చింది' అని వివేకానంద ఇంటర్నేషనల్ ఫౌండేషన్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో జనరల్ బిపిన్ రావత్ అన్నారు.'చైనా చాలా నిధులను పెట్టుబడి పెట్టగలిగింది. వారు సాంకేతిక పరిజ్ఞానాన్ని నింపేలా చూడడానికి చాలా నిధులను కేటాయించారు.

అందువల్ల వారు ఖచ్చితంగా మనపై ఆధిక్యంలో ఉన్నారు. మేము వారితో సమానంగా ఉన్నామని నిర్ధారించుకోవడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నాం' అని చెప్పారు. చైనా మనపై సైబర్ దాడులు చేయగలదని మాకు తెలుసునని, అది మన వ్యవస్థలకు పెద్ద మొత్తంలో అంతరాయం కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు.'సైబర్ రక్షణను నిర్ధారించే వ్యవస్థను సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాం. అందువల్ల సైబర్ ఏజెన్సీని సృష్టించగలిగాం. ఇది సాయుధ దళాలలో స్వంత ఏజెన్సీ. సైబర్ దాడికి గురైనప్పటికీ, సైబర్ దాడి సమయం, ప్రభావం ఎక్కువ కాలం ఉండదని నిర్ధారించడానికి ప్రతి సేవకు దాని స్వంత సైబర్ ఏజెన్సీ ఉన్నది. వేము ఆ సైబర్ దాడిని అధిగమించగలం. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా లేదా ఫైర్‌వాల్‌ల ద్వారా నివారణ మార్గాల ద్వారా వ్యవస్థలతో కొనసాగ గలగాలి' అని జనరల్ రావత్ అన్నారు.

## స్వతంత్ర విచారణ జరగాల్సిందే.. సుప్రీంకోర్టులోనూ అనిల్ దేశ్‌ముఖ్‌కు షాక్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:: మహారాష్ట్ర మాజీ హోంమంత్రి అనిల్ దేశ్‌ముఖ్‌కు సుప్రీంకోర్టులోనూ చుక్కెదురైంది. ఈ విషయంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న దేశ్‌ముఖ్‌తోపాటు ఆరోపణలు చేసిన ముంబై మాజీ కమిషనర్ పరమ్ బీర్ సింగ్‌పైనా విచారణ జరగాల్సిందేనని కోర్టు స్పష్టం చేసింది. తనపై సీబీఐ విచారణ జరపాలన్న బాంబే హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ అనిల్ దేశ్‌ముఖ్ సుప్రీంకోర్టుకు వెళ్లిన విషయం తెలిసిందే. అయితే ఆయనతోపాటు మహారాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లను అత్యున్నత న్యాయస్థానం కొట్టేసింది.విచారణ సందర్భంగా జస్టిస్ కౌల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఆరోపణలు చేసింది మీ శత్రువు కాదు. మీ కుడి భుజంగా భావించే వ్యక్తి (పరమ్ బీర్ సింగ్) చేశారు. అందుకే ఇద్దరిపైనా విచారణ జరగాల్సిందే అని జస్టిస్ కౌల్ స్పష్టం చేశారు. మహారాష్ట్రకు చెందిన ఉన్నత స్థాయి అధికారుల పాత్ర ఇందులో ఉన్నదని ఆయన అన్నారు.

అనిల్ దేశ్‌ముఖ్ తరఫున వాదించిన న్యాయవాది కపిల్ సిబల్ దీనికి అభ్యంతరం వ్యక్తం చేశారు. చట్టం అందరికీ ఒకేలా వర్తింపజేయాలని ఆయన కోరారు. పోలీస్ కమిషనర్ చేసిన ఆరోపణే సాక్ష్యం కాదు కదా అని ఆయన వాదించారు. దేశ్‌ముఖ్ వాదన వినకుండా ప్రాథమిక విచారణ జరగకూడదని సిబల్ అన్నారు.అయితే సిబల్ వాదనలతో సుప్రీంకోర్టు ఏకీభవించలేదు. ఆరోపణలు చాలా తీవ్రమైనవి. హోంమంత్రి, పోలీస్ కమిషనర్‌ల పాత్ర ఇందులో ఉంది. ఇద్దరి మధ్య సంబంధాలు చెడే వరకూ ఇద్దరూ చాలా సన్నిహితంగా కలిసి పని చేశారు. దీనిపై సీబీఐ విచారణ జరపకూడదా? ఆరోపణల తీవ్రత, ఇందులో ఉన్న వ్యక్తులను చూస్తే స్వతంత్ర విచారణ జరగాల్సిందే అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కౌల్ స్పష్టం చేశారు.

## మధ్యప్రదేశ్‌లో 60 గంటల పాటు లాక్‌డౌన్

భోపాల్, ఏప్రిల్ 8:: కరోనా కేసులు పెరిగిపోతున్న నేపథ్యంలో మధ్యప్రదేశ్‌లోని పట్టణ ప్రాంతాల్లో 60 గంటల పాటు లాక్‌డౌన్ విధిస్తున్నట్లు గురువారం ప్రకటించారు ఆ రాష్ట్ర సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్. శుక్రవారం సాయంత్రం 6 గంటల నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు ఈ లాక్‌డౌన్ అమల్లో ఉండనుంది. సంక్షోభ నిర్వహణ బృందం సమావేశం తర్వాత కేసులు పెరిగిపోతున్న పట్టణాల్లో ఎలాంటి చర్యలు తీసుకోవాలో నిర్ణయం తీసుకుంటామని శివరాజ్‌సింగ్ చెప్పారు. పెద్ద నగరాల్లో మరోసారి కంటైన్మెంట్ జోన్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

గత 24 గంటల్లోనే మధ్యప్రదేశ్‌లో 4 వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకూ రాష్ట్రంలో మొత్తం 3.18 లక్షల మంది కరోనా బారిన పడ్డారు. మధ్యప్రదేశ్‌లో పెద్ద నగరాలైన ఇండోర్, భోపాల్‌లలో కేసుల సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ఇండోర్‌లోనే గత 24 గంటల్లో 866 కేసులు నమోదయ్యాయి. ఇప్పటి వరకూ రాష్ట్రంలో కరోనా కారణంగా 4 వేల మందికిపైగా చనిపోయారు.

## నెలాఖరులోగా బంజారా, ఆదివాస్ భవన్‌లు సిద్ధం చేయాలి

హైదరాబాద్, ఏప్రిల్ 8 : బంజారాహిల్స్‌లో నిర్మిస్తున్న బంజారా భవన్, ఆదివాసీ భవన్ ల నిర్మాణ పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అధికారులను ఆదేశించారు.

బంజారాలు, ఆదివాసీల ఆత్మగౌరవ ప్రతీకలుగా బంజారాహిల్స్‌లో ఒక్కొక్కటి రూ.20 కోట్ల చొప్పున మొత్తం రూ.40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణం అవుతున్న పనులను.. సీఎంవో కార్యదర్శి భూపాల్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టినా జడ్ చోంగ్తు, చీఫ్ ఇంజినీర్ శంకర్, ఇతర అధికారులతో కలిసి మంత్రి పనులను తనిఖీ చేశారు.

ఇప్పటికే దాదాపుగా భవనాల నిర్మాణం పూర్తి అయిందని అధికారులు వివరించారు. వచ్చే నెలలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులు మీదుగా ఈ భవనాలను ప్రారంభించుకునే విధంగా ఏ ఒక్క పని పెండింగ్ లేకుండా పనులు చేయాలని అధికారులను ఆదేశించారు

### చరిత్రలో నేటినిజం




కం॥ కుశలాత్మగ నటనమునూ
దశదిశలను వెలుగ జేసి తనదగు శక్తిన
విశదీకరించు - నభవుడు
యశమును వానగ గురిసె - "జయాబచ్చను"పై !!

( ఏప్రిల్ 9 జయా (బాధురీ) బచ్చన్ జననం..)



-రాధశ్రీ
సెల్: 9494481210



# బెంగాల్ పోరు : అధికారంలోకి వస్తే యాంటీ రోమియో స్క్వాడ్స్ !



కోల్‌కతా, ఏప్రిల్ 8: పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో యాంటీ రోమియో స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేస్తామని యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్ హామీ ఇచ్చారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హుగ్లీలో గురువారం ప్రచార ర్యాలీని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. యాంటీ రోమియో స్క్వాడ్స్‌ను నియమించిన మరుక్షణమే తృణమూల్ కాంగ్రెస్ ఆకతాయిలను జైలుకు పంపుతారని అన్నారు. మహిళల ప్రయోజనాలను కాపాడేలా యూపీ తరహాలో బెంగాల్‌లోనూ యాంటీ రోమియో స్క్వాడ్స్‌ను బీజేపీ ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. మే 2 తర్వాత దీదీ జై శ్రీరాం అని నినదించడం మొదలుపెడతారని యోగి వ్యాఖ్యానించారు. సీఏఏకు వ్యతిరేకంగా జరిగిన నిరసనల్లో తృణమూల్ కాంగ్రెస్ నేతలు హింసను ప్రేరేపించేలా వ్యవహరించారని ఆరోపించారు. ఇక అంతకుముందు జరిగిన మరో ర్యాలీలో యోగి మాట్లాడుతూ జై శ్రీరాం నినాదాలు వింటే దీదీ అసౌకర్యంగా ఫీలవుతున్నారని యోగి వ్యాఖ్యానించారు

# బాట సారులకు తాగునీటిని అందించడం అభినందనీయం

హైదరాబాద్, ఏప్రిల్ 8: వేసవిలో బాట సారులకు తాగునీటిని అందించాలని భావించడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ వారి వారి దుకాణాలు, మాల్ వద్ద బాటసారులు, దుకాణాలకువచ్చే కస్టమర్ల కోసం తాగునీటిని ఏర్పాటు చేయాలని రాంగోపాల్‌పేట డివిజన్‌లో ప్రతి ఒక్కచోట ఇలా ఉచిత తాగునీటి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రాంగోపాల్‌పేట డివిజన్ కార్పోరేటర్ చీరె సుచిత్రా శ్రీకాంత్ అన్నారు. మంగళవారం డివిజన్ పరిధిలోని రాణిగంజ్ క్రాస్‌రోడ్డు వద్ద దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని కార్పోరేటర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలంలో త్రపి ఒక్కరూ వారి దుకాణాలు ముందుక చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని, అలాగే త్రపి ఒక్కరూ వారి ఇండ్లపైన పక్షుల కోసం తాగునీటిని అందుబాటులో ఉంచాలని ఆమె ఆకాంక్షించారు. వేసవిలో ప్రతి ఒక్కరూ చలి వేంద్రాలు ఏర్పాటు చేసి తోటి వారి దాహాన్ని తీర్చాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమాలు ఆనంద్‌వ్యాస్, నరేష్, కంది అనురాధ, శ్రీనివాసులు, మనోహర్, రవి యాదవ్, చీరె శ్రీనివాస్, సంతోష్, మదన్, దుర్గాప్రసాద్ , డి. శ్రీనివాస్, మనోజ్ ఉపాధ్యాయ, ఆఫ్టజ్, ఆలయ కార్యనిర్వాహకులు అశోక్‌యాదవ్‌చ సత్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జెండా పీకేసే ముందు ఎమోషన్స్ మామూలేలే'

అమరావతి, ఏప్రిల్ 8:: టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, ఆయన తనయుడు నారా లోకేశ్‌పై వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి ట్విటర్ వేదికగా మండిపడ్డారు. 'టీఆర్ఎస్‌లో తెలంగాణ టీడీపీ విలీనమైంది, టీడీపీని మూసేశారు. ఏపీ టీడీపీని బంగాళాఖాతంలో విలీనం చేయాలసిందే. లేకపోతే కృష్ణార్పణమో, గోదావరిలో నిమజ్జనం చేస్తారా? పప్పు నాయకత్వంలో జాతీయ పార్టీని చేయాలనుకున్న చంద్రంకు ఇక నిరాశా, నిస్పృహే. చాలా రాష్ట్రాలకు డబ్బు మూటలు పంపించాడే! అవి ఏమైనట్లు?' అని విజయసాయిరెడ్డి నిలదీశారు.'జగన్ గారు ఎన్ని ఉద్యోగాలిచ్చారో మీ బాబును, కుల మీడియాను అడుగు మాలోకం. నీతో చర్చ ఏంటి మరీ అసహ్యంగా. చిన్న మెదడు డ్యామేజి అయినోడివి ఏదైనా అంటావు. ఖర్మ కాకపోతే ఆ దిక్కుమాలిన పార్టీకి నువ్వో 'పేద్ద' నాయకుడివి. జెండా పీకేసే ముందు ఇలాంటి ఎమోషన్స్ మామూలేలే'. అంటూ విజయసాయిరెడ్డి ఎద్దేవా చేశారు.

## భారతదేశాని కి, జపాన్ కు మధ్య విద్య పరమైన, పరిశోధన పరమైన సహకారం - ఆదాన, ప్రదానాల కు గాను ఎమ్ఒయు

హైదరాబాద్, ఏప్రిల్ 8:భారత ప్రభుత్వ అంతరిక్ష విభాగానికి చెందిన నేశనల్ ఎట్ మాస్ఫేరిక్ రిసర్చ్ లాబరేటరీ కి (ఎన్ఎఆర్ఎల్), జపాన్ లోని క్యోటో లో గల క్యోటో యూనివర్సిటీ కి చెందిన రిసర్చ్ ఇన్స్ టిట్యూట్ ఫార్ సస్ టేనబుల్ హ్యూమనస్ఫియర్ కు (ఆర్ఐఎస్ హెచ్) మధ్య 2020 నవంబరు 4న, 2020 నవంబరు 11న సంబంధిత సంస్థ ల మధ్య విద్య పరమైన, పరిశోధనాత్మకమైన సహకారం మరియు పరస్పర ఆదాన ప్రదానం కోసం ఒక అవగాహన పూర్వక ఒప్పంద పత్రం (ఎమ్ఒయు) పై సంతకాలైన సంగతి ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం దృష్టి కి తీసుకు రావడమైంది.

ఉద్దేశ్యాలు

వాతావరణ విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం ఎన్ఎఆర్ఎల్ మరియు ఆర్ఐఎస్‌హెచ్ ల పరిశోధన సదుపాయాల ను వినియోగించుకొంటూ సహకార పూర్వకమైన విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలు/ ప్రచార ఉద్యమాలు తత్సంబంధిత అధ్యయనాలు, విజ్ఞాన శాస్త్ర సంబంధిత సామగ్రి ఆదాన ప్రదాన ప్రచురణలు, సమాచారం సంయుక్త పరిశోధన సమావేశాలు, వర్క్ షాపులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, పరిశోధకుల రాకపోకల రంగాల లో ఉభయ సంస్థలు వాటి సహకారాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఈ అవగాహన పూర్వక ఒప్పంద పత్రం వీలు కల్పిస్తుంది.

ఈ ఎమ్ఒయు మాధ్యమం ద్వారా జపాన్ లోని శిగరాకీ లో మిడిల్ ఎండ్ అపర్ ఏట్ మాస్ఫియర్ (ఎమ్ యు) రేడార్, ఇండోనేశియా లోని కోతోతాబంగ్ లో గల ఇక్వెటరియల్ ఎట్ మాస్ఫియర్ రేడార్ (ఇఎఆర్), ఆర్ఐఎస్‌హెచ్ కు చెందిన అనుపూరక ఉపకరణాల తో పాటు ఎన్ఎఆర్ఎల్ వద్ద గల మేసస్ఫియర్-స్ట్రాటస్ఫియర్-ట్రోపస్ఫియర్ (ఎమ్ఎస్ టి ) రేడార్ , ఇంకా ఇతర ఉపలబ్ధ అనుపూరక ఉపకరణాల వంటి సదుపాయాలను పరస్పరం ఉపయోగించుకోవడం సాధ్యపడనుంది.

పూర్వరంగం

ఎన్ఎఆర్ఎల్, ఆర్ఐఎస్‌హెచ్ లు వాతావరణ సంబంధ విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక విజ్ఞానం రంగం తో పాటు శాస్త్రవేత్త ల పరస్పర ఆదాన- ప్రదానం లోనూ సహకారాన్ని అందించుకొంటూ వస్తున్నాయి. ఈ వ్యవస్థ ను ఒక అవగాహనపూర్వక ఒప్పంద పత్రం మాధ్యమం ద్వారా 2008వ సంవత్సరం లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది. పైన ప్రస్తావించిన అవగాహనపూర్వక ఒప్పంద పత్రాన్ని 2013వ సంవత్సరం లో తిరిగి నవీకరించుకోవడమైంది. ఉభయ పక్షాలు కొత్త దిశానిర్దేశాలకు అనుగుణం గా సహకారాత్మక అనుసంధానానికి ప్రోత్సహాన్ని అందించడం కోసం ఒక సరికొత్త అవగాహనపూర్వక ఒప్పంద పత్రం పైన 2020వ సంవత్సరం నవంబరు లో సంతకాలు చేశాయి; ఈ పత్రాన్ని ఒక పక్షానికి మరొక పక్షం ఇచ్చి, పుచ్చుకొన్నాయి.

ఆర్ఐఎస్‌హెచ్ నడుపుతున్న వాతావరణ రేడార్ సంబంధిత అంతర్జాతీయ పాఠశాల లో రిసోర్స్ పర్సన్స్ గా ఎన్ఎఆర్ఎల్ శాస్త్రవేత్తలు విధుల ను నిర్వర్తిస్తున్నారు. క్యోటో యూనివర్శిటీ కి చెందిన ఆచార్యులు, పరిశోధకుల బృందమొకటి ఎన్ఎఆర్ఎల్ ను సందర్శించింది; ఈ రెండు సంస్థలు చేపడుతున్న సహకారాత్మక పరిశోధన లను పటిష్టపరచడం కోసం ఒక కేంద్రిత కార్యశాల ను నిర్వహించడం జరిగింది.

## గీత కార్మిక కుటుంబానికి ఎన్నారై చేయూత...



రాజన్న సిరిసిల్లా, ఏప్రిల్ 8 (నేటినిజం ప్రతినిధి): చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన కొండ రాజశేఖర్ గౌడ్ (35) అనే గీత కార్మికుడు 2 నెలల క్రితం తాటి చెట్టు పైనుండి పడి తీవ్రగాయాలు కాగా తలకు బలమైన గాయాలు తగలడంతో ఆపరేషన్ కు రూపాయలు 12 లక్షల ఖర్చు కాగా నిరుపేద కుటుంబం కావడంతో వైద్యానికి అప్పులు చేయగా కొంతమంది దాతలు ఇప్పటికే ఆర్థిక సాయం అందజేయగా, బండపల్లి గ్రామానికి చెందిన ఎన్నారైలు దర్శనాల వెంకట్ రూపాయలు 5000, కాసారపు రాములు రూపాయల 5000, కటకం రవి రూపాయలు 5000, కటకం లింగారెడ్డి 5000, వడ్నాల బాలరాజు 4000, పల్లికొండ గంగా నరేష్ 2000, గడ్డం జయ కర్ రెడ్డి 2000, మ్యాకల శంకర్ 2000,పందరి గణేష్ 1000 రూపాయలు విరాళాలు పోగు చేసి పంపగా అట్టి డబ్బులను గురువారం గ్రామ సర్పంచి న్యాత విజయ జర్జీ రాజశేఖర్ గౌడ్ భార్య మాధవికి అందజేశారు, గీత కార్మికుల అయినా రాజశేఖర్ గౌడ్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బండపల్లి ఎన్నారైలను సర్పంచ్ విజయ జర్జ్ అభినందించారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి కాసారపు గంగాధర్ గౌడ్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా డబ్ల్యూహెచ్ఓను ఉద్దేశించి ప్రసంగించిన డాక్టర్ హర్ష్ వర్ధన్

హైదరాబాద్, ఏప్రిల్ 8:ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయాసియా ప్రాంతీయ కార్యాలయాన్ని ఉద్దేశించి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ హర్ష్ వర్ధన్ ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు.

ప్రపంచ సమాజం కలిసి మహమ్మారితో పోరాడుతున్న సంవత్సరానికి గుర్తుగా ఈ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం ఉందని అన్నారు. ఈ సంవత్సరానికి ఎంచుకున్న ఇతివృత్తం , 'ప్రతిఒక్కరికీ మంచి మరియు ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని నిర్మించడం'. మన విధానాలు, కార్యక్రమాలు మరియు చర్యలు అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తు వైపు తీసుకెళ్లాలి అని డాక్టర్ హర్ష్ వర్ధన్ తెలిపారు.

"ప్రజల ఆరోగ్యం ప్రాథమికంగా సమాజంలోని సామాజిక వస్తువులు మరియు సేవలకు న్యాయమైన ప్రాప్యతపై ఆధారపడి ఉందని స్పష్టంగా తెలుస్తుంది. ఆరోగ్యం సమ లభ్యత మరియు సాంఘిక న్యాయం ఒకదానితో ఒకటి అనుసంధానమై ఉన్నాయి. ఈ గత సంవత్సరం ఆరోగ్య సేవలకు సార్వత్రిక ప్రాప్యతను ప్రతి పౌరుడికి వారి సామాజిక-ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా నివారణ నుండి చికిత్స వరకు. నిర్ధారించాల్సిన అవసరం వచ్చింది" అని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.

ఈ రోజు నిర్వహించిన ఈ కార్యక్రమం మంత్రిత్వ శాఖ, ప్రపంచ ఆరోగ్య సంస్థ ఉమ్మడి నిబద్ధత, 'అందరికీ ఆరోగ్యం' అని నిర్ధారించే స్థితిస్థాపక ఆరోగ్య వ్యవస్థను నిర్మించడం లక్ష్యం కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రాథమిక ఆరోగ్య సేవల బలమైన పునాది ఆధారంగా సార్వత్రిక ఆరోగ్య కవరేజీని అందించడం, ప్రజలకు ప్రోత్సాహక మరియు నివారణ నుండి చికిత్స, పునరావాసం మరియు ఉపశమన సంరక్షణ వరకు సమగ్ర సంరక్షణకు ప్రాప్తిని కలిగిస్తుందని నిర్ధారిస్తుంది. ఈ మార్గాల్లో ఇండియా తన ప్రధాన ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని చెప్పారు. ఇందులో రెండు భాగాలున్నాయని ఆయన తెలిపారు.

సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను అందించడానికి 150,000 ఆరోగ్య మరియు సంరక్షణ కేంద్రాల స్థాపన మొదటి ప్రయత్నం. ఆరోగ్య పద్ధతుల ప్రోత్సాహం, వ్యాధి నివారణ, సామాజిక అభివృద్ధి కోసం బహుళ రంగాల చర్యలపై దృష్టి సారించాలి. ఇందులో పౌరులు చురుకుగా పాల్గొంటారు.

రెండవ భాగం ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన, ఇది నగదు రహిత సౌకర్యం అందించేలా కుటుంబానికి రూ.5 లక్షల వరకు కవర్ అయ్యే ఆరోగ్య




సంరక్షణ కల్పించడం.

మన పౌరులలో 500 మిలియన్లకు పైగా ద్వితీయ మరియు తృతీయ సంరక్షణకు ప్రాప్యత భరోసా ఆరోగ్య సంరక్షణ సేవలను సమానంగా అందించే దిశగా చెప్పుకోదగినఅడుగులు పడ్డాయి. ఆరోగ్యకరమైన భారతదేశాన్ని నిర్మించడానికి మరియు ఇలాంటి మార్గాల్లో ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని నిర్మించడానికి అసమానతలను పరిష్కరించడానికి, మరింత సంఘటిత మరియు కేంద్రీకృత చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి డాక్టర్ హర్ష్ వర్ధన్ అన్నారు. సరిహద్దులు దాటి అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని డబ్ల్యూహెచ్ఓ చేసిన సూచన సద ఆచరణీయం అని ఆయన అన్నారు. ఈ దిశగా భారత్ కోవిడ్-19 కి ప్రతిస్పందనగా ప్రపంచానికి సహకారం అందించే దృక్పథంతో భారత్ పని చేస్తుందని ఆయన తెలిపారు. వాక్సిన్ మైత్రి అనే చొరవతో 80 దేశాలకు భారత్ కోవిడ్ వాక్సిన్ ను అందజేసిందని ఆయన చెప్పారు. ప్రాచీన తత్వం వసుధైవ కుటుంబం అనేది ఈ సంస్కృతిలో ఒక భాగమని, ప్రపంచం ఒక కుటుంబం అన్నదే మా సూత్రం అని కేంద్ర మంత్రి తెలిపారు. "ప్రపంచ ఆరోగ్య దినోత్సవం 2021 సందర్భంగా, భారత ప్రభుత్వం తరపున నేను ఒక విషయం పునరుద్ఘాతిస్తున్నాను, ప్రజలందరికీ, నాణ్యమైన ఆరోగ్య సేవలను పొందేలా చూడాలన్నదే మా నిబద్ధత. ఎక్కడ, ఎప్పుడు ఏ అవసరమైన, ఆర్థిక ఇబ్బందులు లేకుండా సజావుగా, ఆరోగ్యకరమైన ప్రపంచాన్ని నిర్మించే దిశగా పయనం సాగిద్దాం" అని డాక్టర్ హర్ష్ వర్ధన్ ప్రపంచ ఆరోగ్య సంస్థ నుద్దేశించి చేసిన ప్రసంగంలో స్పష్టం చేశారు.

### వివిధ వర్గాలకు చెందిన ప్రజల్లో ఐక్యతాభావాన్ని పెంపొందించేందుకు

# నిర్వహిస్తున్న కార్యక్రమాలకు విశేషస్పందన

కరీంనగర్. ఏప్రిల్ 8 (నేటినిజం ప్రతినిధి ):ప్రజల్లో ఐక్యతాభావాన్ని పెంపొందించడంతోపాటు, సోషల్‌మీడియాల్లో వచ్చే దుష్ప్రచారాలను నమ్మవద్దంటూ కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా పోలీసులు వివిధ వర్గాలకు చెందిన ప్రజలతో నిర్వహిస్తున్న వాడల్లోని కూడళ్ళలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు విశేష స్పందన లభిస్తోంది. అన్నివర్గాలకు చెందిన ప్రజలు ఈ కార్యక్రమాలకు హాజరవుతుండటమే కాకుండా ప్రజల రక్షణ,భద్రత చర్యలపై పోలీసులు తీసుకుంటున్న చర్యలపై అవగాహన కల్పిస్తున్నారు.



ఈ కార్యక్రమాల్లో అన్నివర్గాల ప్రజలను పోలీసులు భాగస్వాములను చేస్తూ నిర్వహిస్తున్నారు. శాంతి,సంక్షేమ కమిటి సభ్యులు, వివిధ మతాలకు చెందిన పెద్దలు చురుకుగా ఈ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. సోషల్ మీడియాల్లో వచ్చే దుష్ప్రచారాలతో ఉద్రేకాలకు లోనుకావద్దని, వివిధ మతాలకు చెందిన వారి విశ్వాసాలకు భంగం కలిగించే చర్యలకు పాల్పడేవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. సోషల్‌మీడియాల్లో తప్పుడు పోస్టులు పెట్టి వివిధ వర్గాలకు చెందిన ప్రజలను రెచ్చగొడుతున్న వారి వివరాలను ఆరాతీసి చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉందని, అన్నివర్గాలకు చెందిన ప్రజలు సంయమనంతో వ్యవహరిస్తూ పోలీసులకు తమవంతు సహకారం అందజేయాలని ఈ సమావేశాల సందర్భంగా కోరుతున్నారు. వివిధ వర్గాలకు చెందిన ప్రజలను ఎవరూ రెచ్చగొట్టే ప్రయత్నాలు చేసినా ఉద్రేకాలకు లోనుకాకుండా సంబంధిత పోలీసులకు సమాచారం అందించినట్లయితే సత్వరం ఆ ప్రాంతానికి చేరుకుని పరిస్థితులను అదుపులోకి తీసుకవస్తామని చెబుతున్నారు. శాంతి,సంక్షేమ కమిటి సభ్యులు, వివిధ మతాలకు చెందిన పెద్దలు ఈ కార్యక్రమాలకు తప్పకుండా హాజరయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. శాంతియుత వాతావరణాన్ని భగ్నం చేసేందుకు కొందరు వ్యక్తులు సోషల్‌మీడియాలను ఉపయోగించుకుంటూ ప్రయత్నాలు చేస్తారనే విషయాన్ని గుర్తించాలని కోరారు. అన్నివర్గాలకు చెందిన ప్రజలు సోదరభావంతో మెదులుతుండటం వల్లనే కరీంనగర్ శాంతియుత వాతావరణంతో వర్ధిల్లుతోందని, అన్నివర్గాలకు చెందిన ప్రజలు ఇదేస్ఫూర్తితో వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణ చర్యల్లో పోలీసులకు తమవంతు సహకారాన్ని అందిస్తూ పోలీసుల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

**నిరంతరం వాహనాల తనిఖీలు**

రోడ్డు నియమనిబంధనలు విస్మరించి కొందరు అల్లరిమూకలు రోడ్లపై తిరగడాన్ని నియంత్రించడం, అపరిచిత వ్యక్తుల కదలికలకు కళ్ళేం వేసేందుకు ప్రతిరోజు వివిధ సమయాల్లో వాహనాల తనిఖీలను నిర్వహించడం జరుగుతోంది. అనుమానాస్పద వ్యక్తులు తటస్థపడినట్లయితే వారి నేరచరిత్రను గుర్తించేందుకు అత్యాధునిక సాంకేతిక పరికరాలను తనిఖీల సందర్భంగా వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. నిమిషాల వ్యవధిలో అనుమానాస్పద వ్యక్తుల నేరచరిత్రను గుర్తిస్తామని చెబుతున్నారు. ఈ వాహనాల తనిఖీలతో సరైన ధృవపత్రాలు లేని వ్యక్తులు రోడ్లపైకి వాహనాలతో వచ్చి ఇబ్బందులు సృష్టించే అవకాశం ఉండదని, లక్షలాదిరూపాయల విలువచేసే వాహనాలను పిల్లలకు కొనుగోలు చేసి ఇవ్వడం తల్లిదండ్రులు చేస్తున్న తప్పిదంగా కనిపిస్తోంది. అతివేగం, అజాగ్రత్తగా నడిపి ప్రమాదాలకు కారణం అవుతున్నారని, తమపిల్లలు ఏంచేస్తున్నారో గమనిస్తూనే వారిని సన్మార్గంలో పయనించేలా తల్లిదండ్రు లు చర్యలు తీసుకోవాలి. నిరంతరం వాహనాల తనిఖీలు నిర్వహించడం వల్ల రోడ్డు నియమనిబంధనలు పాటించని పలువాహనాలు పట్టుబడుతున్నాయి.

# పాతబస్తీలో ఉచిత వైద్య శిబిరం

హైదరాబాద్, ఏప్రిల్ 8: చార్మినార్ నియోజకవర్గం మొగల్‌పుర డివిజన్‌లో మంగళవారం బిజెపి 41వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు. హుస్సేనీఅలం కాళభైరవ్ మందిరంతో పాటు పలు ప్రాంతాలలో బిజెపి నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోల్కొండ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి టి. ఉమామహేంద్ర మాట్లాడుతూ బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలకు వైద్య పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ప్రవీణ్ బాగ్డే, కె.సురేందర్, రాజేందర్, నరహరి, కునాల్ రావు, ఎస్. ప్రవీణ్, పద్మ,జి. సత్యనారాయణ పేర్కొన్నారు.

## కరోనా వ్యాక్సిన్ రెండో డోస్ తీసుకున్న కేంద్ర మంత్రి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 8:: కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ కొవిడ్-19 టీకా రెండో డోసును తీసుకున్నారు. గురువారం న్యూఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా హాస్పిటల్‌లో వ్యాక్సిన్ తీసుకున్నట్లు ట్విట్టర్ ద్వారా తెలిపారు. మహమ్మారికి భయపడాలని, టీకాకు కాదన్నారు. కొవిన్ వెబ్‌పోర్టల్‌లో టీకా తీసుకునేందుకు పేర్లు నమోదు చేసుకొని, వ్యాక్సిన్ వేసుకోవాలని సూచించారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి మార్చి 6న మొదటి డోసు తీసుకున్నారు. భారతదేశంలో కొవిడ్ టీకా పంపిణీ సరికొత్త మైలు రాయిని చేరింది. ఇప్పటి వరకు 9 కోట్లకుపైగా డోసులు పంపిణీ చేసినట్లు కేంద్ర ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపింది.



# నేషనల్ ప్రోగ్రామ్ ఆన్ హై ఎఫిశెంసీ సోలర్ పీవీ మాడ్యూల్స్' పేరు తో ఉత్పత్తితో ముడిపెట్టిన ప్రోత్సాహక పథకానికి ఆమోదం తెలిపిన మంత్రిమండలి

హైదరాబాద్, ఏప్రిల్ 8:అధిక సామర్థ్యం కలిగిన సోలర్ పీవీ (ఫోటో వాల్టిక్) మాడ్యూల్స్ లో గీగా వాట్ (జిడబ్ల్యు) శ్రేణి నిర్మాణ శక్తి ని సాధించడం కోసం 'నేశనల్ ప్రోగ్రామ్ ఆన్ హై ఎఫిశెంసీ సోలర్ పీవీ (ఫోటో వాల్టిక్) మాడ్యూల్స్' పేరు తో ఉత్పత్తి తో ముడిపడినటువంటి ప్రోత్సాహక పథకాన్ని (పిఎల్ఐ) ని అమలు చేయాలంటూ నూతన ఉ నవీకరణ యోగ్య శక్తి మంత్రిత్వ శాఖ చేసిన ప్రతిపాదన కు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షత న జరిగిన మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు ను అమలు చేయడానికి 4,500 కోట్ల రూపాయలు వ్యయమవుతుంది.

ప్రస్తుతం సోలర్ సామర్థ్యం పెంపుదల కోసం దిగుమతి చేసుకొంటున్న సోలర్ పివి సెల్స్ మరియు మాడ్యూల్స్ పైనే ఆధారపడటం జరుగుతోంది. ఎందుకంటే దేశీయ తయారీ పరిశ్రమ దగ్గర సోలర్ పివి సెల్స్, మాడ్యూల్స్ సంబంధిత నిర్వహణ సామర్థ్యాలు పరిమితం గా మాత్రమే ఉంటున్నాయి. 'నేశనల్ ప్రోగ్రామ్ ఆన్ హై ఎఫిశెంసీ సోలర్ పీవీ (ఫోటో వాల్టిక్) మాడ్యూల్స్' తో విద్యుత్తు వంటి వ్యూహాత్మక రంగం లో దిగుమతులపై ఆధారపడే ధోరణి తగ్గనుంది. ఇది 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమాని కి సైతం ఊతాన్ని అందించగలదు.

సోలర్ పివి తయారీ సంస్థల ను పారదర్శకమైనటువంటి స్పర్థాత్మక బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుంది. సోలర్ పీవీ మేన్యుఫాక్చరింగ్ ప్లాంటుల ను ప్రారంభించిన తరువాత 5 సంవత్సరాల పాటు పిఎల్ఐ ని వితరణ చేస్తారు. మరి ఇది అధిక సామర్థ్యం కలిగినటువంటి సోలర్ పివి మాడ్యూల్స్ అమ్మకాల పై ఆధారపడి ఉ ంటుంది. తయారీదారు సంస్థల కు అధిక సామర్థ్యం కలిగిన సోలర్ పీవీ మాడ్యూల్స్ తో పాటు వాటికి అవసరమైన వస్తు సామగ్రి ని దేశీయ బజారు నుంచి సేకరించేందుకు కూడా ప్రతిఫలాన్ని ముట్టచెప్పడం జరుగుతుంది. ఈ విధంగా, మాడ్యూల్స్ సామర్థం పెరుగుతూ పోతుంది. అంతేకాకుండా స్థానికం గా విలువ జోడింపు సైతం పుంజుకొంటుంది. ఈ రెంటికి అనుగుణం గా పిఎల్ఐ సొమ్ము ను అందించడం జరుగుతుంది.

ఈ పథకం ద్వారా అందగలవని ఆశిస్తున్న ప్రయోజనాలు/ఫలితాలు :

ఇంటిగ్రేటెడ్ సోలర్ పివి మేన్యుఫాక్చరింగ్ ప్లాంటు ల సామర్థ్యం లో 10,000 మెగా వాట్ మేరకు వృద్ధి చోటుచేసుకోగలదు;

సోలర్ పీవీ మేన్యుఫాక్చరింగ్ ప్రాజెక్టుల లో దాదాపుగా 17,200 కోట్ల రూపాయల విలువైన ప్రత్యక్ష పెట్టుబడి అందిరాగలదు;

5 సంవత్సరాల కాలం లో 'బేలన్స్ ఆఫ్ మెటీరియల్స్' కోసం 17,500 కోట్ల రూపాయల మేరకు గిరాకీ పెరగగలదు;

సుమారు 30,000 మంది కి ప్రత్యక్ష ఉపాధి, ఇంచుమించు 1,20,000 మంది కి పరోక్ష ఉపాధి అవకాశాలు లభించగలవు;

ప్రతి సంవత్సరం రమారమి 17,500 కోట్ల రూపాయల విలువ మేరకు దిగుమతులు చేసుకోవలసిన అవసరం తలెత్తదు; అంతేకాదు,

అధిక సామర్థ్యం కలిగిన సోలర్ పీవీ మాడ్యూల్స్ ను దక్కించుకోవడానికి గాను పరిశోధన - అభివృద్ధి (ఆర్ ఉ డి) కార్యాల కు జోరు లభిస్తుంది.

# షిర్డీ సాయి ఆలయం మూసివేత

హైదరాబాద్, ఏప్రిల్ 8: కొవిడ్ మహమ్మారి మహారాష్ట్రలో భయంకర రూపాన్ని దాల్చడంతో దానిని ఎదుర్కోవడానికి ప్రభుత్వం ఇప్పటికే అనేక చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే ప్రఖ్యాత షిర్డి సాయిబాబా దేవాలయం అధికార్లు ఆలయాన్ని సోమవారం రాత్రి నుంచి నిరవధికంగా చేసివేస్తున్నట్లు ప్రకటించారు. మళ్లీ ఎప్పుడు తెరిచేది తర్వాత ప్రకటిస్తామని ఓ ప్రకటనలో తెలయజేశారు. మహారాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం మతపరమైన స్థలాలను కొవిడ-19 పెరుగుతున్న నేపథ్యంలో మూసివేయవలసి ఉంటుంది. అందుకే తాము షిర్డి సాయినాథుని ఆలయాన్ని సోమవారం రాత్రి 8 నుంచి తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు మూసి ఉంచుతున్నట్లు శ్రీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ అధికారి రవీంద్ర థాకరే తెలియజేశారు

# త్రిశంకు స్వర్గంలో విద్య, వైద్యరంగాలు విలవిల...!

దేశ దశ, దిశలను నిర్ణయించే ప్రమాణాలుగా అందరికీ అందుబాటులో నాణ్యమైన విద్య మరియు ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన వైద్య సదుపాయాలు అనబడే రెండు ముఖ్య అంశాలు గుర్తించబడ్డాయి. విద్యావంతులు పెరిగితే పేదరికం, నిరక్షరాస్యత మరియు జనాభా విస్పోటనం అదుపు చేయబడతాయి. విద్య మరియు వైద్య సదుపాయాల కల్పన ప్రభుత్వాల కనీస బాధ్యతలుగా, ప్రథమ ప్రాధాన్యతగా ఉండాలి. ప్రభుత్వాలు విద్య, వైద్యరంగాలను భారంగా, ఉత్పాదకత లేని రంగాలుగా గుర్తించడం భవిష్యత్తు తరాలకు శాపంగా మారనున్నాయి. కరోనా ఉధృతితో విద్యాలయాలకు సెలవులు ఇవ్వడటంతో ఆన్‌లైన్ తరగతుల నీలి తెరల దారులు మరోసారి తెరుచుకున్నాయి. ఆన్‌లైన్ తరగతుల ద్వారా బోధనలు సరిగ్గా జరగడం లేదని, విద్యార్థులు అర్థం చేసుకోలేక పోతున్నారని మన అనుభవాలు తెలుపుతున్నాయి. ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో విద్యాలయాలు తెరిచి విద్యా బోధన జరిగేలా చూస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యాలయాలు మూసివేసి తల్లితండ్రులను/విద్యార్థులను/ఉపాధ్యాయులను విస్మయానికి గురిచేసింది. కరోనాతో సహజీవనం చేస్తూ మానవ జీవనయానం జరగాల్సిందే. తగు జాగ్రత్తలు తీసుకుంటూ తమ తమ పనులు చూసుకోవలసిందే. విద్యాలయాలు మూసివేయడం శాశ్విత పరిష్కారం కాదని మనందరికి తెలుసు. సత్వరమే విద్యాలయాలు తెరిచి, తగు కరోనా జాగ్రత్తలు తీసుకుంటూ విద్య సమపార్జన జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. విద్యాలయాలు ఇలాగే మరి కొంత సమయం మూసి వేస్తే, రాబోయే జాతీయ అంతర్జాతీయ ప్రవేశ పరీక్షల్లో మన తెలంగాణ యువత వెనకబడడం ఖాయమని తోస్తున్నది. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు సకల సదుపాయాలు కల్పించాల్సిన ప్రభుత్వాలు, తమ బాధ్యతలను ప్రైవేటుకు వదిలేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. 6 నుంచి 14 వయస్సుగల బాలలు అందరికీ ఉచిత, తప్పనిసరి విద్య హక్కును భారత రాజ్యాంగం కల్పించిన విషయాన్ని ప్రభుత్వాలు మరిచి పోవడం విచారకరం. ప్రాథమిక విద్య కల్పనలో 70 శాతం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో పాటు కొంత భారాన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు మోస్తున్నాయి. విద్యాలయాలను నెలకొల్పడం ఎంత ముఖ్యమో, జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలకు సరిపోయే నాణ్యమైన విద్యను కల్పించడం కూడా అంత కన్న అతి ప్రధానమని గమనించాలి. మన విద్యా విధానంలో థియరిటికల్ నాలెడ్జికి ఎక్కువ, ప్రయోగాత్మక పరిజ్ఞానం తక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. పుస్తకంలోని ప్రశ్నలు/జవాబులను బట్టీ పట్టడం, ర్యాంకుల వెంట పాఠశాలలు/తల్లితండ్రులు వెలం వెర్రిగా పడడం, సృజనకు/ఆలోచనా విస్తృతికి/ఊహాశక్తి విస్తరణకు అవకాశం లేక పోవడంతో డిగ్రీలు కాగితాల వరకే పరిమితం అయ్యాయి. నైపుణ్య వికాసం సన్నపూస అయ్యింది. చదువంటే డాక్టర్ లేదా ఇంజనీరు కావడమనే దుస్థితికి మన విద్యావిధానం చేరడం దురదృష్టకరం. వీటికి సమాధానంగా నూతన విద్యా విధానం-2020 ప్రవేశ పట్టి, శాస్త్రసాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మక ఆలోచనలు మరియు వ్యక్తిత్వ వికాస అంశాలకు పెద్ద పీట వేసి రాబోయే నిపుణత కలిగిన తరాన్ని నిర్మించాలని ఆశిద్దాం.

ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతంలో అక్షరాస్యత రేటు 77.2 శాతం ఉ ండడం, వీరిలో 82.1 శాతం పురుషుల రేటు మరియు 65.5 శాతం మహిళా అక్షరాస్యత రేటు ఉంది. ప్రపంచ అక్షరాస్యత రేటు 86.3 శాతంతో పోల్చితే భారత్ చాలా వెనుకబడి ఉందని అర్థం అవుతున్నది. విద్య ప్రమాణాలను ప్రభావితం చేసే అంశాల్లో మౌళిక వసతులు కలిగిన విద్యాలయాలు, పని దినాలు, సుశిక్షితులైన ఉపాధ్యాయులు, విద్యా విధానం, క్రీడా వసతులు, సిలబస్ కూర్పు, విద్యార్థి - ఉపాధ్యాయ మరియు బాలల జనాభా - విద్యాలయాల నిష్పత్తులు లాంటివి ముఖ్య భూమికను నిర్వహిస్తాయి. పాఠశాలలో బాలల నమోదు రేటును పెంచడంతో పాటు డ్రాప్ అవుట్‌లను తగ్గించడంలో దృష్టి సారించాలి. భారతీయ పాఠశాల విద్యలో ఉ పాధ్యాయ-విద్యార్థి నిష్పత్తి 1 : 32ఉండగా, ఉన్నత విద్యలో 1 : 24గా ఉ న్నది. దక్షిణ ఆఫ్రికా దేశాల్లో టీచర్-విద్యార్థి నిష్పత్తి 1 : 80 ఉండగా జార్జియాలో 1 : 6 ఉన్నది. మన దేశంలో 29 శాతం స్కూల్ డ్రాప్‌అవుట్‌లు ఉండడం సంపూర్ణ అక్షరాస్యత సాధనకు అవరోధంగా నిలుస్తున్నది.

కరోనా కల్లోల నేపథ్యంలో ప్రజారోగ్యం గాల్లో దీపమైంది. కరోనా కట్టడికి వైద్యరంగ వారియర్స్ ప్రాణాలకు తెగించి ఎనలేని సేవలు చేయడం మనమింకా మరువలేదు. 138 కోట్ల జనాభా కలిగిన స్వతంత్ర భారతంలో ఉచిత వైద్య సదుపాయాల కల్పనలో ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. ముఖ్యంగా బీహార్, యూపీలో పాటు కొండ ప్రాంత ఈశాన్య మరియు జమ్ము-కాశ్మీర్ లాంటి రాష్ట్రాల్లో వైద్య వసతుల కొరత అధికంగా ఉన్నది. గ్రామీణంలో వైద్య సబ్-సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు లాంటి ప్రభుత్వ వైద్య సౌకర్యాలు కొంతమేరకు దేశ నలుమూలల విస్తరించబడి ఉన్నప్పటికీ అందరికీ ఉచిత వైద్యం అందడం లేదు. అధిక జనాభా, నాటు వైద్య ఆచారాలు, మూఢ విశ్వాసాలు, నిరక్షరాస్యత, పేదరికం, భౌగోళిక స్వభావాలు, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం, ఔషధాల కొరత, ప్రైవేట్ ఆసుపత్రుల అనైతిక కదలికలు, అర్హత కలిగిన వైద్యుల కొరత లాంటి అనేక సవాళ్ళ నడుమ అందరికీ ఉచిత వైద్య సేవలు లభించడం ప్రభుత్వాలకు అసాధ్యంగా తోసుతున్నది.

ఐక్యరాజ్యసమితి సిఫార్సుల ప్రకారం ప్రతి 1000 జనాభాకు ఒక డాక్టర్ ఉండాలి (1 : 1000 నిష్పత్తి). తాజా వివరాల ప్రకారం భారత్‌లో అల్లోపతిక్ డాక్టర్ -జనాభా నిష్పత్తి 1 : 1,404 (0.8 : 1000) ఉండడంతో అందరికీ ఉచిత వైద్య అందడం లేదు. ఇండియాలో 12 లక్షల యంబిబియస్ డాక్టర్లు, 8.85 లక్షల ఆక్సిల్లరీ నర్సులు, 21.30 లక్షల రిజిస్టర్డ్ నర్సులు మరియు 56,644 మహిళా హెల్త్ విజిటర్స్ ఉన్నారని అంచనా. డాక్టర్-జనాభా నిష్పత్తిలో బీహార్‌లో 1 : 28,391, యూపీలో 1 : 19,962 నమోదు కావడం వైద్య సేవల కొరతను నిరూపిస్తున్నది. జర్మనీలో 4 : 1000, ఆస్ట్రేలియాలో 3.37 : 1000, అమెరికాలో 2.55 : 1000 డాక్టర్-జనాభా నిష్పత్తి ఉన్నది. ఢిల్లీలో అత్యధిక డాక్టర్లు ప్రజావైద్య సేవలో ఉండగా, గోవాలో అత్యధిక రిజిస్టర్డ్ వైద్యులు ఉన్నారని తేలింది. నీతి ఆయోగ్ వివరాల ప్రకారం ఆరోగ్యకర రాష్ట్రాల జాబితాలో కేరళ, ఆంధ్ర ప్రదేశ్‌లు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఉండగా, తెలంగాణ మాత్రం 10వ స్థానంలో ఉన్నది. దేశంలోని అల్లోపతి డాక్టర్లలో 52 శాతం ఐదు రాష్ట్రాలలోనే (మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మరియు యూపీ) ఉన్నారు. దేశవ్యాప్తంగా 479 వైద్య కళాశాల ద్వారా ప్రతి ఏటా 67,218 మంది యంబిబియస్ కోర్సులో చేరుతున్నారు. వీరితో పాటుగా ఆయుష్ (ఆయుర్వేద, యోగా, యునానీ, సిద్ధ మరియు హోమియోపతి) వైద్య విధానాలు కూడా 7.88 లక్షల నిపుణుల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నాయి. గ్రామీణ భారతంలో ఆర్‌యంపి, పియంపి లాంటి రిజిస్టర్డ్ మెడికల్ ప్రక్టీషనర్స్ కూడా విలువైన వైద్య సేవలు అందిస్తున్నారు.

విద్యను నిర్లక్ష్యం చేస్తే తరాల నిర్మాణాలు తగలబడి పోతాయని, వైద్యం అందని యెడల అనారోగ్య మానవ వనరులు అభివృద్ధిలో భాగస్వామ్యం కాలేరని తెలుసుకోవాలి. విద్య, వైద్యాన్ని ప్రజలకే వదిలి, ప్రభుత్వాలు ఎక్కువ కాలం స్థిరంగా నిలబడ లేవు. విద్యావంతులతో దేశ సమగ్రాభివృద్ధి మరియు ఆరోగ్యకర సమాజంతో బహుముఖీన ప్రగతి పరుగులు పెడుతుంది. ప్రభుత్వాలు మరియు పౌర సమాజం విద్య మరియు వైద్యానికి అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని, భారతీయులంతా ఆరోగ్యకర విద్యావంతులు కావాలని నిండు మనసుతో కోరుకుందాం.



- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

## వైట్ గూడ్స్ (ఎయిర్ కండీషనర్లు మరియు ఎల్‌ఈడి లైట్స్) రంగానికి

# ఉత్పాదకతతో కూడిన ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం

హైదరాబాద్, ఏప్రిల్ 8: 'ఆత్మ నిర్భర్ భారత్' సాధనలో మరో ముఖ్యమైన అడుగుగా ఈ రోజుప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర మంత్రివర్గం వైట్ గూడ్స్ (ఎయిర్ కండీషనర్లు మరియు ఎల్‌ఈడి లైట్స్)రంగానికి రూ. 6,238 కోట్ల రూపాయల విలువ చేసే ఉత్పాదకతతో కూడిన ప్రోత్సాహక (పిఎల్ఐ) పథకానికి ఆమోదం తెలిపింది.

అంతర్జాతీయ పోటీని తట్టుకొని అభివృద్ధి సాధించే విధంగా భారతదేశ తయారీ రంగాన్ని తీర్చిదిద్దడానికి ఎదురవుతున్న అడ్డంకులను తొలగించి అభివృద్ధికి అనువైన వాతావరణాన్ని నెలకొల్పాలన్న లక్ష్యంతో ఈ పథకానికి రూపకల్పన జరిగింది. ఉత్పత్తి రంగంలో భారతదేశం ప్రపంచంలో కీలక పాత్ర పోషించడానికి ఉపకరించే వ్యవస్థను రూపొందించడానికి ఈ పథకం దోహదపడుతుంది. ఈ పథకం ద్వారా భారీ ఎత్తున విదేశీ పెట్టుబడులు రావడంతో పాటు ఉపాధి అవకాశాలు మెరుగుపడి ఎగుమతులు మరింత పెరుగుతాయని ఆశిస్తున్నారు.

మంత్రివర్గం ఆమోదించిన పిఎల్ ఐ పథకం ఎయిర్ కండిషనర్లు మరియు ఎల్ఇడి లైట్ల తయారీ సంస్థలకు ఐదేళ్ల కాలానికి భారతదేశంలో తయారయ్యే వస్తువుల అమ్మకాలపై 4% నుండి 6% వరకు ప్రోత్సాహాన్ని కల్పిస్తుంది. గుర్తించిన ప్రాంతాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి వివిధ రకాల వస్తువుల తయారీకి విభాగాలను గుర్తించడం జరిగింది.

భారతదేశం అవసరమైన సామర్థ్యం లేకపోవడంతో ప్రస్తుతం ఉత్పత్తి కాకుండా వున్న వస్తువులు, ఉప భాగాల తయారీలో ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్రోత్సాహకాలను అందించడం జరుగుతుంది. పూర్తయిన వస్తువులను బిగించడానికి ఈ ప్రోత్సాహకాలు వర్తించవు.

అర్హత ప్రమాణాలు కలిగి వున్న సంస్థలు పథకం ప్రయోజనాలను పొందుతాయి. కొత్తగా పెట్టుబడులు పెట్టె సంస్థలకు ఈ ప్రోత్సాహకాలు అందుబాటులో ఉంటాయి. సంబంధిత సంవత్సరంలో ప్రోత్సాహకాలను పొందడానికి ఆ సంవత్సరంలో మొత్తం పెట్టిన పెట్టుబడులను మరియు వస్తువుల విలువకి నిర్దేశించిన కొలమానాలను అమలు చేయవలసి ఉ ంటుంది.

ఇదే వస్తువుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ఇతర ఉత్పాదకతతో కూడిన ప్రోత్సాహక పథకాల ద్వారా లబ్ది పొందుతున్న సంస్థలు నూతన పథక పరిధిలోకి రావు. అయితే, ఈ సంస్థలు కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్రాల ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ద్వారా తమకు వర్తించే ప్రయోజనాలను పొందడానికి అవకాశం ఉ ంటుంది. ఈ పథకాన్ని ఏ ఒక్క ప్రాంతం లేదా కొంతమందికి మాత్రమే కాకుండా యావత్ భారతదేశంలో అమలు చేయడం జరుగుతుంది. అనేక ఎంఎస్ఎంఇలతో సహా పలు ప్రపంచ, దేశీయ కంపెనీలు ఈ పథకం వల్ల ప్రయోజనం పొందే అవకాశం ఉంది.ఎసి మరియు ఎల్ఇడి పరిశ్రమల్లో ప్రస్తుతం ఉన్న వృద్ధి రేటు కంటే ఎక్కువ వృద్ధి రేటును సాధించడానికి, ఈ రంగంలో దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా తీర్చి దిద్దే సౌకర్యాలను అందించి దీనిని అవసరమైన వాతావర ణాన్ని కల్పించడంలో ఈ పథకం కీలకపాత్ర పోషిస్తుందని భావిస్తున్నారు. స్వదేశీ విదేశీ మార్కెట్లలో అమ్మకాలను సాగించడానికి జాతీయ అంతర్జాతీయ ప్రమాణాల మేరకు వస్తువులను తప్పనిసరిగా ఉ త్పత్తి చేయవలసి ఉంటుంది. దీనివల్ల పరిశోధన ఆవిష్కర ణల రంగాలలో పెట్టుబడులు వస్తాయి. రానున్న ఐదేళ్ల కాలంలో పిఎల్ఐ పథకం వల్ల రూ. 7,920 కోట్ల పెట్టుబడులు వస్తాయని , ఉత్పత్తి రూ. 1,68,000 కోట్లకు చేరుకుంటుందని , రూ .64,400 కోట్ల విలువైన వస్తువులు ఎగుమతి అవుతాయని, ప్రత్యక్ష మరియు పరోక్ష మార్గాల్లో రూ. 49,300 కోట్ల ఆదాయం సమకూరడమే కాకుండా నాలుగు లక్షలఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు.

# నారా లోకేశ్‌కు ఘన స్వాగతం

హైదరాబాద్, ఏప్రిల్ 8: తిరుపతి ఉప ఉన్నికల ప్రచారంలో భాగంగా శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మంగళవారం పర్యటించారు.

ఈ సందర్భంగా ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల కేంద్రంలోని ఎంనగర్,ఆర్అండ్ఆర్ కాలనీ, ఆదాల నగర్‌లలో ఇంటింటికి వెళ్ళి రాష్ట్రంలో వైఎస్సార్సీపి చేస్తున్న అక్రమాలను, అన్యాయాలను ఓటర్లకు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలను పెంచడంతో సగటు పేదవారి జీవన విధానాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తిరుపతి ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎంపి అభ్యర్థి పనబాక లక్ష్మికి ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.


ఆహ్వానం

జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్

ఆధ్వర్యంలో

కిన్నెర కార్యదర్శి శ్రీ మద్దాళి రఘురామ్


సప్తతి జన్మదినోత్సవం సందర్భంగా

వారు రచించిన

అక్షరాల కన్నీరు

(కవితా సంపుటి)

ఆవిష్కరణ




మంగళవారం 13, ఏప్రిల్ 2021 సా॥ 5 గంటలకు

శ్రీ త్యాగరాయగానసభ, చిక్కడపల్లి, హైదరాబాద్

ముఖ్యఅతిథి : జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి, చైర్మన్, సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్, న్యూ ఢిల్లీ

గ్రంథావిష్కర్త : డా॥ కె.వి. రమణ, ఐఎఎస్ (రి), తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు

అధ్యక్షులు : ఆచార్య ఎన్. గోపి, పూర్వ ఉపకులపతి, తెలుగు విశ్వవిద్యాలయం

సభాప్రారంభం : డా॥ ఆర్ ప్రభాకరరావు, ఐపిఎస్ (రి), అధ్యక్షులు, కిన్నెర ఆర్ట్ థియేటర్స్

విశిష్ట అతిథి : డా॥ వోలేటి పార్వతీశం, ప్రముఖ సాహితీ వేత్త

గౌరవ అతిథులు : డా॥ ఎం.కె. రాము, రసమయి వ్యవస్థాపకులు

లయన్ వై.కె. నాగేశ్వరరావు, అధ్యక్షులు, యువకళావాహిని

శ్రీ కళా వి.ఎస్. జనార్ధనమూర్తి, అధ్యక్షులు, శ్రీ త్యాగరాయగానసభ

అంకితం : శ్రీ కె.వి. సుబ్బారావు మరియు శ్రీ ఎస్. ద్వారకానాథరావు

తొలి ప్రతి స్వీకర్త : డా॥ ఎన్. వెంకట్రావు

సాంస్కృతిక కార్యక్రమం శ్రీ వై.ఎస్. రామకృష్ణ సమర్పణలో

సినీ లలిత గేతాల సంగీత విభావరి

వ్యాఖ్యాత : సినీ విజ్ఞాన విశారద శ్రీ ఎస్.వి. రామారావు

లయన్ గుదిబండి వెంకటరెడ్డి, చైర్మన్ | లయన్ వి.వి. రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి | పెద్దూరి వెంకట దాసు, సంయుక్త కార్యదర్శి


# ప్రభుత్వం నిషేధించిన 1,20,000/- రూపాయల విలువ గల గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు



రాజన్న సిరిసిల్లా, ఏప్రిల్ 8 (నేటినిజం ప్రతినిధి): ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకుటాస్క్ ఫోర్స్ సిబ్బందికి వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు గురువారం చంద్రంపేట గ్రామంలో ఎల్లంకి శ్రీనివాస కిరాణా షాపులో తనిఖీ చేయగా నిషేధిత గుట్కా లభ్యమైంది. నిషేధిత గుట్కా విలువ అందాజ ఒక లక్ష ఇరవై వేల రూపాయల (1,20,000/-)విలువ గలదు. తగు చర్య నిమిత్తం సిరిసిల్ల పోలీస్ స్టేషన్ లో ఎల్లంకి శ్రీనివాస్, నిషేధిత గుట్కా ను అప్పగించడం అయినది. టాస్కోఫర్స్ ఎస్సై వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు, అంబర్ ప్యాకెట్లు, అమ్మడం మరియు. ఇండ్లల్లో దాచిపెట్టడం నేరం మరియు గ్రామాలలో గుట్కా, మద్యం, ఎవరైనా అమ్మితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు. గ్రామాలలోని ప్రజలు మరి యువకులు ఏదైనా సమాచారం ఉంటే దయల్ 100 కు, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారుఈ టాస్క్ లో టాస్కోఫర్స్ఎస్.ఐ వెంకటేశ్వర్లు,రాంరెడ్డి సిబ్బంది తిరుపతి బాబురమేష్,తిరుపతి పాల్గొన్నారు..

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి




రాజన్న సిరిసిల్లా, ఏప్రిల్ 8 (నేటినిజం ప్రతినిధి):కథలాపూర్ మండలం తాండ్రీయాలలో ఆత్మహత్య చేసుకున్న చింతకుంట మాజీ సభ్యురాలు బొడ్డు మేఘన భౌతిక కాయానికి అలాగే గంభీర్ పూర్ గ్రామంలో ఆకస్మికంగా మరణించిన యువకుడు దారం అనిల్ రెడ్డి( 27) భౌతిక కాయానికి నివాళు లర్పించి,వారి కుటుంబ సభ్యులను వేములవాడ టీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట తాండ్రీయాల సర్పంచ్ గడీల ప్రసాద్,వైస్ ఎంపీపీ కిరణ్ రావు,సర్పంచులు ఎం జీ రెడ్డి, బైర మల్లేష్, సీతారాములు, శ్రీనివాస్, పోతు శేఖర్, ఎంపీటీసీలు గంగారెడ్డి, జలందర్, రాజు,ప్రసాద్, మాజీ ఎంపిటీసీ గంగారాం, టీఆర్ ఎస్ నాయకులు జవ్వాజి గణేష్, సత్యనారాయణ, ధర్మపురి జలందర్,మంచాల మహేష్, తదితరులు ఉన్నారు.

# కోవిడ్ వ్యాక్సినేషన్ అవగాహన కై 5, 27వ డివిజన్లలో కలెక్టర్ శశాంక పర్యటన

## -ప్రజల్లో స్ఫూర్తి నింపేందుకు వ్యాక్సిన్ తీసుకున్న అబ్బాస్ సమి





కరీంనగర్. ఏప్రిల్ 8 (నేటినిజం ప్రతినిధి):కోవిడ్ టీకా తీసుకునేందుకు ప్రజల్లో నెలకొన్న అపోహలు తొలగించేందుకు, 45 సంవత్సరాలు దాటినా ప్రతిఒక్కరు విధిగా వ్యాక్సిన్ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. గురువారం నగరంలో ని 5వ డివిజన్ లో కలెక్టర్ పర్యటించారు. పట్టణ ఆరోగ్య వైద్య కేంద్రంలో వ్యాక్సినేషన్ ప్రక్రియను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సిన్ తీసుకోవడానికి ప్రజలు ముందుకు రాకపోవడంతో ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు కలెక్టర్ పర్యటించారు. కరోనా రెండోదశ ఉగ్రరూపం దాల్చుతుండటంతో, రోజు కేసుల నమోదు ఎక్కువ అవుతుండటంతో తప్పనిసరిగా ప్రజలు నిర్భయంగా టీకా వేయించుకోవాలని లేకుంటే ప్రాణాలకు ప్రమాదమని తెలిపారు. ఈసందర్భంగా కలెక్టర్ సమక్షంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమి, పలువురు కార్పొరేటర్లు, 5, 27 డివిజన్లకు చెందిన 20 మంది కోవిడ్ వ్యాక్సిన్ తీసుకున్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు జహెరా బాను, గౌసియా బేగం, ఎంఐఎం యూత్ లీడర్ అజహర్ దబీర్, వైద్య అధికారిణి డాక్టర్ వరుణ, సిబ్బంది సులోచన, స్వప్న, ఎంఐఎం నేతలు కాజమ్ అలీఖాన్, నసిరుద్దీన్, జఫర్ ఖాన్, ఇబ్రహీం, పర్వీన్, అక్తర్, బాబా ఇర్ఫాన్, సమీర్, వసీం, అధ్నాన్ అబ్బాస్, సాజిద్ మాజిద్, రషీద్, మూర్తుజా తదితరులు పాల్గొన్నారు.

# ఏజెంట్‌గా అఖిల్ లుక్ అదిరిపోయిందంతే..!




అక్కినేని అఖిల్ మంచి హిట్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాడు. చివరిగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ అనే చిత్రాన్ని చేయగా, ఇందులో అఖిల్ సరసన పూజా హెగ్డే నటిస్తోంది. అఖిల్, హలో, మిస్టర్ మజ్నుచిత్రాల తర్వాత అఖిల్ నటించిన మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ చిత్రం ఫ్యాన్స్‌ను తప్పక అలరిస్తుందని అంటున్నారు. జీ2 పిక్చర్స్ పతాకంపై బన్నీ వాసు నిర్మిస్తున్నాడు. అల్లు అరవింద్ సమర్పిస్తున్నా ఈ సినిమాకు గోపి సుందర్ సంగీతం అందిస్తున్నాడు.

ఇక అఖిల్ సురేందర్ రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమా చేయనున్నట్టు ఆ మధ్య అఫీషియల్ ప్రకటన వచ్చిన విషయం తెలిసిందే. చిరంజీవితో సైరా నరసింహా రెడ్డి వంటి బ్లాక్ బస్టర్ తీసిన తర్వాత సురేందర్ రెడ్డి ఇప్పుడు అఖిల్‌తో సినిమా చేసేందుకు సిద్ధమయ్యాడు. వక్కంతం వంశీ అందించిన పవర్ ఫుల్ స్టోరీతో ఈ చిత్రం భారీ స్థాయిలో రూపొందనుంది. అఖిల్ అక్కినేని, సురేందర్ రెడ్డిల క్రేజీ కాంబినేషన్లో రానున్న ఈ ప్రతిష్టాత్మక చిత్రాన్నిఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై రామబ్రహ్మం సుంకర, సురెండర్2 సినిమా బ్యానర్ పై సురేందర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ రోజు అఖిల్ బర్త్ డే సందర్భంగా చిత్ర టైటిల్‌తో ఫస్ట్ లుక్ విడుదల చేశాయి. ఏజెంట్ అనే టైటిల్‌తో రూపొందనున్న ఈ చిత్రంలో అఖిల్ సరికొత్త లుక్‌లో కనిపిస్తున్నాడు.

# ఆదిపురుష్‌లో లక్ష్మణుడుగా సన్నీ సింగ్



దేశ వ్యాప్తంగా తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రాలలో ఆదిపురుష్ ఒకటి. బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం రామాయణ ఇతిహాసం నేపథ్యంలో రూపొందు తుంది. ఇప్పటికే చిత్రానికి సంబంధించి కొంత భాగం షూటింగ్ పూర్తి చేశారు.

ఆదిపురుష్ చిత్రంలో ప్రభాస్ రాముడిగా కనిపించనుండగా, ఆయన సరసన కృతిసనన్‌ను సీతగా ఎంపిక చేశారు. ఇక లక్ష్మణుడిగా పలువురు పేర్లు వినిపించగా, చివరికి బాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ నటుడు సన్నీ సింగ్ లక్ష్మణుడి పాత్రలో మెరవనున్నట్టు తెలుస్తుంది.

లక్ష్మణుడి పాత్రలో కనిపించేందుకు సన్నీ మెళుకువలు నేర్చుకుంటున్నాడట. హావ భావాలు, నడవడిక, పాత్ర తీరు తెన్నులు వంటి వాటిపై దృష్టి పెట్టినట్టు తెలుస్తుంది. ఇండియాలోనే బిగ్గెస్ట్ విజువల్ వండర్‌గా ఓం రౌత్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఇందులో రావణుడిగా సైఫ్ అలీ ఖాన్ నటిస్తున్నాడు. వచ్చే ఏడాది ఆగష్టు 11న చిత్రాన్ని రిలీజ్ చేయాలని మేకర్స్ భావించినప్పటికీ, కరోనా వలన పలు మార్పులు జరిగే అవకాశం లేకపోలేదు.

# రాధే ఫ్యాన్స్‌కు బ్యాడ్‌న్యూస్.. రిలీజ్ ఇప్పట్లో లేనట్లే అన్న సల్మాన్



బాలీవుడ్ కండల వీరుడు సల్మాన్ ఖాన్ నటిస్తున్న రాధే మూవీ కోసం అభిమానులు చాలా రోజులుగా ఎదురు చూస్తున్నారు. ఈ రంజాన్‌కే మూవీ రిలీజ్ అవుతోందని తెగ సంబరపడ్డారు. అయితే సల్లూ భాయ్ మాత్రం వాళ్లకు బ్యాడ్ న్యూస్ చెప్పాడు. కొవిడ్ కేసులు పెరిగిపోతున్న నేపథ్యంలో రాధేను వచ్చే ఏడాది రంజాన్‌కే రిలీజ్ చేసే అవకాశాలు ఉన్నట్లు అతడు చెప్పాడు. నిజానికి ఈ మూవీ గతేడాది రంజాన్‌కే రిలీజ్ కావాల్సి ఉంది. కరోనా మహమ్మారి వల్లే రిలీజ్‌ను ఈ ఏడాదికి వాయిదా వేశారు. మే 13న రిలీజ్ చేయడానికి మేకర్స్ సిద్ధమయ్యారు.

**రాధే రిలీజ్‌పై సల్మాన్ ఏమన్నాడు?**

ఈ మధ్య జరిగిన ఓ బుక్ లాంచ్‌లో రాధే: యువర్ మోస్ట్ వాంటెడ్ భాయ్ మూవీ రిలీజ్‌పై సల్లూ భాయ్ మాట్లాడాడు. రాధేను ముందే రిలీజ్ చేయాలనుకున్నాం. ఇప్పటికీ మూవీని ఈద్‌కు రిలీజ్ చేయడానికి ప్రయత్నిస్తున్నాం. కానీ లాక్‌డౌన్ ఇలాగే కొనసాగితే మాత్రం రిలీజ్‌ను వచ్చే ఈద్‌కు వాయిదా వేయాల్సి రావచ్చు. కానీ ప్రజలు మాత్రం ప్రభుత్వం సూచించిన అన్ని జాగ్రత్తలు తప్పకుండా పాటించాలి. మాస్కులు తప్పకుండా పెట్టుకోవాలి. భౌతిక దూరం పాటించాలి అని సల్మాన్ చెప్పాడు. అలా చేస్తే కొవిడ్ రెండో దశ త్వరలోనే సమసిపోతుందని, తన మూవీ రిలీజ్ అవుతుందని అన్నాడు. లాక్‌డౌన్‌ల వల్ల రోజు కూలీలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని, ఆ పరిస్థితి రాకుండా అందరూ కొవిడ్ నిబంధనలు పాటించాలనీ సూచించాడు. మూవీ రిలీజ్ కన్నా ప్రజల ప్రాణాలే ముఖ్యమని సల్మాన్ స్పష్టం చేశాడు. దేవుడి దయ ఉంటే ఈ ఈద్‌కే రాధే రిలీజ్ అవుతుందని కూడా అతడు అన్నాడు. ప్రభుదేవా దర్శకత్వం వహించిన ఈ మూవీ.. సౌత్ కొరియా సినిమా అవుట్‌లాస్‌కు రీమేక్.

# సుకుమార్ ఏం ఇచ్చినా జీవితాంతం గుర్తుండిపోతుంది!



"నేను ఏం చేసినా, ఎంత కష్టపడినా మీకు నచ్చటవే నాక్కావాల్సింది. మీకోసం కష్టపడతాను. తగ్గేదే లే... అని అభిమానులకు హామీ ఇస్తున్నాను" అన్నారు హీరో అల్లు అర్జున్. ఆయన కథానాయకుడుగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న పాన్ ఇండియా చిత్రం 'పుష్ప'. గురువారం బన్నీ పుట్టిన రోజు సందర్భంగా ఈ చిత్రంలో పుష్పరాజ్ పాత్రను పరిచయంచేస్తూ రూపొందించిన టీజర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ"మై డియర్ ఫ్యాన్స్, నా ఆర్మీ అందరికీ థ్యాంక్స్. ఈ రోజు ఇక్కడ 'పుష్ప' టీజర్ ను ఆవిష్కరించటంతో పాటు నా పుట్టిన రోజును మీతో కలసి సెలబ్రేట్ చేసుకోవటం సంతోషంగా ఉంది. ఇంతకంటే ఏం కావాలి! ఈ బర్త్‌డే నాకు చాలా స్పెషల్‌గా మిగిలిపోతుంది. నా సినిమా లైఫ్ టేకాఫ్ అయింది సుకుమార్ గారి 'ఆర్య'తో. ఇప్పుడు నాకు 'ఐకాన్ స్టార్' అనే కొత్త బిరుదు ఇచ్చారు. ఆయన ఏం ఇచ్చినా జీవితాంతం గుర్తుండిపోతుంది.

'తగ్గేదే లే...' అనేది సినిమాలో క్యారెక్టర్‌కు వాడే ఊత పదం మాత్రమే కాదు నా హృదయానికి చాలా దగ్గరైన మాట కూడా. నాకు భయమేసినప్పుడు నాకు నేను చెప్పుకునే మాట.. నన్ను నేను ప్రోత్సహించుకోవటానికి మరింత కష్టపడటానికి చెప్పుకునే మాట. టీజర్‌లో మీరు చూసింది కొంతే..'పుష్ప'లో ఇంకా చాలా విశేషాలు ఉన్నాయి. వాటి గురించి తర్వాత చెప్తాను. 'పుష్ప'తో దేవీ, సుకుమార్, నేను.... ముగ్గురం కలసి వస్తున్నాం. దేవి శ్రీ ప్రసాద్ కూడా తన సంగీతంతో తగ్గేది లే.. అంటున్నాడు. ఈ సినిమా గ్రాండియర్‌గా తెరకెక్కటానికి కారణం మైత్రీమూవీస్ నవీన్, రవి, సతీష్ గారు. వాళ్ల సహకారం మరువలేనిది. అభిమానులు నా పేరు మీద చేస్తున్న మంచి పనులు చూస్తున్నాను. అది నా అదృష్టం" అని అన్నారు.

సుకుమార్ మాట్లాడుతూ "స్టైలిష్ స్టార్ అనే బిరుదు బన్నీకి ఎప్పుడొచ్చిందో నాకు తెలియదు. కానీ 'పుష్ప' సినిమాలో బన్నీ అద్భుతమైన పెర్‌ఫార్మెన్స్ అందించబోతున్నారు. ఆయన నటన, వస్త్రధారణ, ఫైట్స్ అన్నీ దేనికదే ప్రత్యేకం. కాబట్టే ఇకపైన ఆయన స్టైలిష్ స్టార్ కాదు ఐకాన్ స్టార్. ఈ సినిమా తర్వాత అర్జున్‌ను 'ఐకాన్ స్టార్', 'పుష్ప' అని మాత్రమే పిలవాలి. రామ్‌లక్ష్మణ్, పీటర్ హెయిన్స్, జానీ మాస్టర్, శేఖర్ మాస్టర్ 'పుష్ప'ను అద్భుతంగా తీర్చి దిద్దుతున్నారు. మిరోస్లావ్ బోజెక్ ఫొటోగ్రఫీ 'పుష్ప'కు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. చిత్ర నిర్మాణంలో అద్భుతమైన సహకారం అందించిన నిర్మాతలు రవి శంకర్, నవీన్ యేర్నేని, సతీష్, ప్రవీణ్ గారికి నా ధన్యవాదాలు" అని అన్నారు.

ముత్తంశెట్టి మీడియా కృష్ణ మాట్లాడుతూ "2021లో 'పుష్ప' బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుంది" అన్నారు.

మైత్రీ మూవీ మేకర్స్ రవి మాట్లాడుతూ"'పుష్ప' షూటింగ్‌ను ప్రతికూల పరిస్థితుల్లోనూ కష్టపడి చేశారు. ఆ శ్రమను టీజర్లో చూశారు. ఈ చిత్రాన్ని తీర్చిదిద్దిన సుకుమార్ గారికి థ్యాంక్స్. టీజర్‌లో అర్జున్ గారి పాత్రను ఒక్క నిమిషం చూశారు. సినిమాలో మూడు గంటల పాటు ఇలానే ఆకట్టుకునేలా ఉంటుంది" అని చెప్పారు.

అల్లు శిరీష్ మాట్లాడుతూ "'పుష్ప' టీజర్ చూస్తుంటే ఒక ఫ్యాన్‌గా సూపర్బ్‌గా అనిపించింది. నా కంటూ ఓ స్థాయి వచ్చాక మా అన్నగురించి మాట్లాడతాను. అప్పటివరకూ మౌనంగానే ఉంటాను" అని అన్నారు

కవిసంధ్య ఆహ్వానం
కవి సంధ్య, సాహిత్య సాంస్కృతిక సంస్థ, యానాం
దళిత రచయితల వేదిక, ఆంధ్రప్రదేశ్
సంయుక్త నిర్వహణలో
భారతరత్న డా॥ బి.ఆర్.అంబేడ్కర్ 130వ జయంతి సందర్భంగా
తెలుగు సాహిత్యంలో అంబేడ్కర్
అంతర్జాల సాహిత్య సదస్సు
ఉపాసక కాశి కృష్ణ వేదిక
11 ఏప్రిల్ 2021, ఆదివారం ఉదయం 10 గంటల నుండి
ప్రారంభ సదస్సు : ఉదయం 10:00 గంటలకు
ముఖ్యఅతిథి : పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్, మూర్తిదేవి, కేంద్ర సాహిత్య అకాడెమీ పురస్కృతులు, పూర్వ ఉపాధ్యక్షులు, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం
గౌరవ అతిథి, సదస్సు ప్రారంభకులు : శ్రీ గోరటి వెంకన్న, శాసన మండలి సభ్యులు, తెలంగాణ, ప్రముఖ కవి, ప్రజా వాగ్గేయకారుడు
విశిష్ట అతిథి : డా॥ డి.విజయ్ భాస్కర్, ప్రముఖ నాటక రచయిత, కేంద్ర సంగీత నాటక అకాడెమీ అవార్డు గ్రహీత, పూర్వ సంచాలకులు, భాషా సాంస్కృతిక శాఖ, ఆం.ప్ర.
ఆత్మీయ అతిథి : శ్రీ తుల్లిమిల్లి విల్సన్ సుధాకర్, ప్రముఖ కవి, పూర్వ అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్, ఇండియా టూరిజం
కీలక ప్రసంగం : డా॥ శిఖామణి, ప్రముఖ కవి, విమర్శకులు, కవి సంధ్య సంపాదకులు
అధ్యక్షులు : శ్రీ దాట్ల దేవదానం రాజు, ప్రముఖ కవి, రచయిత, కవిసంధ్య ఉపాధ్యక్షులు
వేదిక పరిచయం : శ్రీ కొమ్మవరపు విల్సన్ రావు, ప్రముఖ కవి
ఆహ్వానం : శ్రీ ముమ్మిడి నాగప్రసాద్, కవి, చిత్రకారులు
వందన సమర్పణ : శ్రీ కొప్పోలు మోహన రావు, కవి

# డాక్టర్ హరేకృష్ణ మహతాబ్ రచించిన ఒడిశా ఇతిహాస్ తాలూకు హిందీ గ్రంథాన్ని ఈ నెల 9న ఆవిష్కరించనున్న ప్రధాన మంత్రి

హైదరాబాద్, ఏప్రిల్ 8ఫప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ న్యూ ఢిల్లీ లోని జన్‌పథ్ లో గల ఆంబేడ్కర్ ఇంటర్‌నేశనల్ సెంటర్ లో ఈ నెల 9వ తేదీ మధ్యాహ్నం 12 గంటల కు 'ఒడిశా ఇతిహాస్' గ్రంథం తాలూకు హిందీ అనువాదాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ పుస్తకాన్ని 'ఉత్కళ్ కేసరి' డాక్టర్ హరేకృష్ణ మహతాబ్ రచించారు. ఇంతవరకు ఒడియా, ఇంగ్లీషు భాషల లో లభ్యమవుతున్న ఈ పుస్తకాన్ని శ్రీ శంకర్‌లాల్ పురోహిత్ హిందీ లోకి అనువాదం చేశారు. ఈ సందర్భం లో కేంద్ర మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ తో పాటు, కటక్ లోక్ సభ సభ్యుడు శ్రీ భర్తృహరి మహతాబ్ లు కూడా పాలుపంచుకోనున్నారు. హిందీ అనువాద గ్రంథం ఆవిష్కరణ కార్యక్రమాన్ని హరేకృష్ణ మహతాబ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసింది.

డాక్టర్ హరేకృష్ణ మహతాబ్ భారతదేశ స్వాతంత్రోద్యమం లో ఎన్నదగిన వ్యక్తుల లో ఒకరు. ఆయన 1946 నుంచి 1950 వరకు, అలాగే 1956 నుంచి 1961 వరకు ఒడిశా కు ముఖ్యమంత్రి గా సేవలు అందించారు. 1942-1945 మధ్య కాలం లో రెండు సంవత్సరాల కు పైగా ఆయన అహమద్ నగర్ ఫోర్ట్ జైలు లో ఉన్నప్పుడు 'ఒడిశా ఇతిహాస్' పుస్తకాన్ని రాశారు.

# ఆలయ హుండీ ఆదాయం 17 లక్షల 83 వేలు

హైదరాబాద్, ఏప్రిల్ 8: శ్రీ వేంకటేశ్వరస్వామి, ఆలయహుండీ ఆదాయం రూ.17,83,353 వచ్చింది.

97 రోజుల హుండీ ఆదాయాన్ని బుధవారం ఆలయ సిబ్బంది, భక్తులు లెక్కించారు. ఆలయ వ్యవస్థాపక వంశీయుడు జి. రాజేంద్రనాథ్‌గౌడ్, ఈవో రామాంజనేయులు పర్యవేక్షించారు.

# మానసిక దివ్యాంగుల కేంద్రానికి సీలింగ్ ఫ్యాన్ల అందజేత

హైదరాబాద్, ఏప్రిల్ 8: నగరంలోని ఏవీ కాలేజీలో (1994-97) ఎంసీఏ పూర్తి చేసిన విద్యార్థుల మిత్ర బృందం తమ పుట్టిన రోజును గుర్తుంచుకునేలా అనాథలను ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. అందులో భాగంఅ తమ మిత్రుడు రాఘవేందర్ పుట్టిన రోజు సందర్భంగా అందజేసిన డబ్బులతో 10 సీలింగ్ ఫ్యాన్లను రాజేంద్రనగర్ సర్కిల్ శివరాంపల్లిలోని ఆరాంఘర్ మానసిక దివ్యాంగుల కేంద్రం మేనేజర్ ఎస్‌జే లాల్‌బాషాకు మిత్రుడు వినోదరావు బుధవారం అందజేశారు.

# మంత్రిపై చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్, ఏప్రిల్8: తనకు పెద్ద పెద్ద సంస్థలు ఉన్నాయని, వాటిలో 10 వేల మంది పనిచేస్తున్నారని వారికి రూ.25 కోట్ల వేతనం చెల్లిస్తున్నామని మంత్రి మల్లిరెడ్డి ప్రకటించిన నేపథ్యంలో దానిని ప్రాథమిక సాక్ష్యంగా పరిగణించి సెక్షన్ 3 కండక్ట్ నియమాల ఉల్లంఘన నేరం కింద తక్షణమే మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం బీసీభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

# తానా కవి సమ్మేళనానికి డాక్టర్ యశోద

హైదరాబాద్, ఏప్రిల్ 8: డా.బీ ఆర్‌కేఆర్ ఎర్రగడ్డ ఆయుర్వేద మెడికల్ కాలేజీ ప్రొఫెసర్‌గా ఇటీవలే పదోన్నతిపై వచ్చిన డాక్టర్ యశోద పెనుబాలకు తానా నుంచి మహాకవి సమ్మేళనానికి ఆహ్వానం లభించింది.

బుధవారం ఎర్రగడ్డలోని ఆయుర్వేద ఆస్పత్రిలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ ప్రపంచ వేదికగా ఈ నెల 10, 11 తేదీల్లో ఉగాది సందర్భంగా 21 దేశాలు పాల్గొనబోతున్న సమ్మేళనానికి ఎంపిక కావడం ఆనందంగా వుందని అన్నారు.

# సీఎం కేసీఆర్ నిర్ణయంపై నాయీ బ్రాహ్మణుల హర్షం

హైదరాబాద్, ఏప్రిల్ 8: ఇచ్చినమాటల ప్రకారం రాష్ట్రంలోని హేర్‌సెలూన్స్, లాండ్రిషాపులు, ధోబీఘాట్‌లకు నెలకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందించనున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల నాయీ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం గోల్నాక తులసీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్‌ను నాయీ బ్రాహ్మణ సేవాసంఘం ప్రతినిధులు కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యాలయం వద్ద ఎమ్మెల్యేతో కలిసి సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సేవా సమితి ప్రతినిధులు మల్లేశంనాయీ, శ్రీనివాస్‌నాయీ, సత్యనారాయణ నాయీ, లక్ష్మణ్‌నాయీ, కనకయ్యనాయీ, వేణుగోపాల్, ప్రసాద్, గోపీనాథ్, మహేందర్, రాజు, కిషన్, ఆంజనేయులు, రమేష్, అశోక్, శంకర్, వేణు, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆధునిక కవుల్లో ప్రముఖులు గడియారం వేంకటశేషశాస్త్రి

హైదరాబాద్, ఏప్రిల్ 8: ఆధునికాంధ్ర కవుల్లో ప్రముఖులు డా॥గడియారం వెంకటశేషశాస్త్రి అని తెలంగాణ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు దేవులపల్లి ప్రభాకరరావు అన్నారు. బుధవారం ప్రముఖ సాహితీవేత్త డా॥గడియారం వెంకటశేషశాస్త్రి జయంతిసభ త్యాగరాయ గానసభలో గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దేవులపల్లి ప్రభాకరరావు మాట్లాడుతూ గడియారం సృజించిన శ్రీ శివభారతం చారిత్రక ఇతిహాస కావ్యమన్నారు. ప్రముఖ సాహితీవేత్త, విమర్శకులు రమణ వెలకమన్ని మాట్లాడుతూ శివభారతం కావ్యాన్ని, విద్యార్థులకు పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వానికి సూచించారు.

# యంత్రంలో పడి విరిగిన గర్భిణి చేయి

హైదరాబాద్, ఏప్రిల్ 8: కాటేదాన్‌లోని రామస్వామి గిట్టి ప్లాస్టిక్ పరిశ్రమలో ఈ నెల 5న యంత్రంలో పడి మధ్యప్రదేశ్‌కు చెందిన భవిత జస్వ (21) కుడ తీఇచేయి మోచేయితో పాటు ఐదు వేళ్లు తెగిపోయాయి. కంపోనీ యజమాని ఆమెను ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించాలని ఆమె భర్త రాజు జస్వకు రూ.2 వేలు ఇచ్చి పంపించి వేశారు. యంత్రంలో పడి కుడిచేయి మోచేయి వరకు తెగిపోయిన మహిళను ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించి, కార్మిక చట్టాల ప్రకారం ఆమెకు నష్టపరిహారం చెల్లించాలని సీఐటీయూ కటేదాన్ క్లస్టర్ కన్వీనర్ జె.రుద్రకుమార్, నాయకులు భాస్కర్, రాజులు డిమాండ్ చేశారు. ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భవిత జస్వను బుధవారం వారు పరామర్శించారు.

ఆహ్వానము
జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్
శ్రీ గుదిబండి వెంకటరెడ్డి జన్మదినోత్సవం
సందర్భంగా ఆత్మీయ పురస్కారాల ప్రదానోత్సవం
ముఖ్య అతిథి : డా॥ ఓలేటి పార్వతీశం, ప్రముఖ సాహితీవేత్త,
సభాధ్యక్షులు : లయన్ డా. చిల్లా రాజశేఖరరెడ్డి, పారిశ్రామికవేత్త
అతిథి సత్కారం : శ్రీ కళా వి.ఎస్. జనార్ధనమూర్తి, అధ్యక్షులు, శ్రీ త్యాగరాయ గాన సభ
సభాప్రారంభం : శ్రీ లంక లక్ష్మీనారాయణ, ఓ.ఎస్.డి. న్యాయశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పురస్కార స్వీకర్తలు
శ్రీమతి సి.హెచ్.రాగిణి, టీ.వీ. సినీ నటి
శ్రీమతి చిల్లా శివపార్వతి, సంగీతం
శ్రీ పల్లె మోహనచంద్ర, మీడియా
కుమారి ఎ.జె. సంధ్యావర్షిణి, కళారంగం
శ్రీమతి జి. రత్నకుమారి, సాంఘిక సేవ
సాంస్కృతిక కార్యక్రమం : లలితగీతాల విభావరి
గానం : శ్రీ శ్యామగాయత్రి మ్యూజిక్ అకాడమి
డైరెక్టర్ & ప్రిన్సిపాల్ శ్రీమతి చిల్లా శివపార్వతి శిష్య బృందం
11-04-2021, ఆదివారం, సా॥ 6-00 గంటలకు
కళా సుబ్బారావు కళావేదిక శ్రీ త్యాగరాయ గాన సభ, చిక్కడపల్లి, హైదరాబాద్.
జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్
గుదిబండి వెంకటరెడ్డి, ఛైర్మన్ | లయన్ వి.వి. రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి
పెద్దూరి వెంకటదాసు, సంయుక్త కార్యదర్శి
శ్రీ త్యాగరాయగానసభ
శ్రీమతి కళా శారదా దీక్షితులు, ప్రధాన కార్యదర్శి

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com